1
నవతెలంగాణ
మెదక్
బుధవారం | 12 జూన్ 2024 | www.navatelangana.com

పిడుగు పడి రైతు మృతి





నవతెలంగాణ-తొగుట

పిడుగు పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని జప్తి లింగారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. మంగళవారం అధికారులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కడారి శ్రీశైలం (44) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వ్యవసాయ పొలం వద్ద పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురై స్పృహ కోల్పోయి ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు, స్థానిక రైతులు సిద్దిపేట ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శ్రీశైలం మృతి చెందాడు. వ్యవసాయ పనులు కోసం వెళ్లి పిడుగు పాటుకు గురై మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్విమ్మింగ్ పూల్‌లో బాలుడు మృతి



నవ తెలంగాణ-సిద్దిపేట

స్విమ్మింగ్ పూల్‌లో బాలుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట పట్టణంలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, సన్నిహితులు తెలిపిన వివరాలు. బొప్పాపూర్ గ్రామానికి చెందిన గిరీష్ (17) మంగళవారం స్విమ్మింగ్ చేయడానికి స్విమ్మింగ్ పూల్‌కు వచ్చినట్లు తెలిపారు. అక్కడ ఏం జరిగిందో తెలియదని, ప్రభుత్వ ఆసుపత్రికి గిరీష్‌ను తీసుకువచ్చారని సమాచారం రావడంతో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడికి వచ్చేసరికి మృతి చెందాడన్నారు. మృతుని బంధువుల రోదనలతో ఆస్పత్రి వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. గిరీష్ బాసర ఐఐటీలో చదువుతున్నాడని తెలిపారు. మృతికి కారణమైన వివరాలు పూర్తిగా తెలవాల్సి ఉంది.

డాక్టర్ పొరపాటు నిర్ణయం వల్లే బాలింత మృతి

- ప్రత్యేక వైద్య బృందం విచారణలో వెలుగులోకి
- జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చర్యలుంటాయి
- జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ వెల్లడి

స్పందన







నవతెలంగాణ-రామాయంపేట

ప్రసవం సమయంలో బాలింత మృతి చెందిన ఘటనలో డాక్టర్ కృష్ణవేణి తప్పుడు వైద్యం, పొరపాటు నిర్ణయాల వల్లే ఆమె మృతి చెందిందని విచారణలో తేలినట్టు జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తెలిపారు. ప్రసవంలో తల్లి బిడ్డ మృతి చెందిన విషయమై, డాక్టర్ల తప్పుడు వైద్యం వంటి విషయాలను 'నవతెలంగాణ'లో వరుస కథనాలు ప్రచురిస్తున్న విషయం పాఠకులకు విదితమే. కాగా ఈ విషయంపై మృతురాలి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, విచారణ కోసం జిల్లా వైద్యాధికారితో పాటు ఇద్దరు స్త్రీ వైద్య నిపుణులు, శిశు వైద్యులు, జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ లతో ప్రత్యేక వైద్యం బృందం కమిటీని నియమించారు. మంగళవారం ప్రత్యేక కమిటీ సాయి కృష్ణ హాస్పిటల్‌లో విచారణ జరిపారు. అనంతరం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ మృతురాలికి ప్రసవం సమయంలో మోదాదుకు మించి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రసవంలో రక్తస్రావం ఎక్కువ జరిగి, పరిస్థితి విషమించిన తర్వాత హైదరాబాద్‌కు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పంపించడం జరిగిందన్నారు. ప్రసవం సమయంలో మోతాదుకు మించి మందులు ఇవ్వకపోయినా, అప్పటికే తీవ్ర రక్తస్రావం జరిగిన మృతురాలికి, రక్తం సపోర్టు ఇచ్చి హైదరాబాద్‌కు పంపించిన ప్రాణాలు పోయే అవకాశం తక్కువగా ఉండేదని తెలిపారు. ప్రసవం కోసం మృతురాలు ఆసుపత్రికి వచ్చినప్పటి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు రికార్డులు చెబుతున్నాయన్నారు. డాక్టర్ కృష్ణవేణి ఇతర రాష్ట్రాలలో స్త్రీ వైద్య నిపుణురాలిగా పీజీ చేసి, ఇప్పటివరకు తెలంగాణలో రిజిస్ట్రేషన్ కూడా చేసుకోలేదని ఆయన వివరించారు. విచారణలో సేకరించిన పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని, ఆయన ఆదేశానుసారం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సాయి కృష్ణ హాస్పిటల్ ల్యాబ్ సీజ్

వైద్యం కోసం వచ్చిన రోగులకు తప్పుడు రిపోర్టు ఇచ్చిన సాయి కృష్ణ హాస్పిటల్ ల్యాబ్‌ను సీజ్ చేయనున్నట్లు డిఎంహెచ్ఓ శ్రీరామ్ తెలిపారు. సాయి కృష్ణ హాస్పిటల్ ల్యాబ్‌లో గతంలో హైపెటైటిస్ బి లేకపోయినా పాజిటివ్ ఉన్నట్లుగా రిపోర్టు ఇచ్చిన సంగతి తెలిసిందే. హాస్పిటల్‌లోని ల్యాబ్‌కు సరైన అనుమతులు కూడా లేవని, నిపుణులైన టెక్నీషియల్ టెస్టులు చేయడం లేదని విచారణలో తేలిందన్నారు. ప్రతి నర్సింగ్ హోమ్‌లో తప్పనిసరిగా ఆసుపత్రితో పాటు, ల్యాబ్‌లకు, ఇతర వాటికి చట్టపరంగా అన్ని అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ విచారణలో వైద్యులు డా.శివ దయాల్, డా.బి.విజయ నిర్మల, డాక్టర్ అనిల డాక్టర్ బి.మాధురి, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ పి. శ్రీనివాసులు, మండల వైద్యాధికారి హరిప్రియ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సాయి కృష్ణ హాస్పిటల్ సీజ్ చేయాలి
కుటుంబ సభ్యుల డిమాండ్

బాధ్యత లేకుండా తప్పుడు వైద్యం చేసి తమ కూతురు మరణానికి కారణమైన డాక్టర్ కృష్ణవేణి పై చర్యలు తీసుకోవడంతో పాటు సాయి క్రిష్ణ హాస్పిటల్‌ను సీజ్ చేయాలని మృతురాలు ఎస్తేర్ కుటుంబ సభ్యులు రామంచ బాలయ్య, కనకవ్వ, శ్వేత, దీవెన, మంద యాదగిరిలు డిమాండ్ చేశారు. తమకు జరిగిన అన్యాయం మరెవరికి జరగకుండా ఉండాలంటే ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ త్వరితగతిన తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

పిడుగు పాటుకు పాడి ఆవు మృతి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

పిడుగు పాటుకు పాడి ఆవు మృతి చెందిన ఘటన నారాయణరావుపేట మండల పరిధిలోని మల్యాల గ్రామంలో మంగళవారం జరిగింది. రైతు బండారి కనకయ్య తెలిపిన వివరాలు ప్రకారం రోజువారీగా ఆవును తన వ్యవసాయ పొలంలో మేతకు బయట కట్టేసి ఇంటికి వెళ్ళాడు. సాయంత్రం తిరిగి వచ్చేసరికి పొలంలో ఆవు పడిపోయి ఉండడంతో వెంటనే గమనించి పిడుగుపాటుకు గురై చనిపోయిందని తెలిపారు. ఆవు సుమారు విలువ 80 వేలు నష్టం జరిగింది. తన జీవనభృతి కోల్పోయానని ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

పిడుగు పడి ఎద్దు మృతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని తాడూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఉరుములతో కూడిన వర్షం పడటం వలన పిడుగు పడి వడ్లకొండ రంగయ్య గౌడ్ అనే రైతుకు చెందిన ఎద్దు మృతి చెందింది. వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న రంగయ్య గౌడ్ ఎద్దు మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని తాజా మాజీ సర్పంచ్ నర్ర ప్రేమల-మహేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు కోరారు.

జేఈఈ అడ్వాన్స్‌లో విదీప్ రెడ్డికి 36వ ర్యాంకు



నవతెలంగాణ - చిన్నకోడూరు

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బెంగళూరుకు చెందిన అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ విద్యార్థి సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు వాసి ఎస్‌ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి జాలపల్లి విజయ్ రెడ్డి కుమారుడు విదీప్ రెడ్డి జేఇఇ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా 36వ ర్యాంక్ సాధించాడు. అడ్వాన్స్ పరీక్షల ఫలితాలు ప్రకటించగానే జయనగర్‌లోని అలెన్ కోచింగ్ సెంటర్ వద్ద సందడి నెలకొంది. ఉత్తమర్యాంకు సాధించిన జె విదీప్ రెడ్డి మాట్లాడుతూ తనకు సాధారణంగా ఫిజిక్స్, మ్యాథ్స్ అంటే చాలా ఇష్టమన్నారు. అయితే, కంప్యూటర్ సైన్స్ చదివే ఐఐటీ బొంబాయిలో తెలివైనవారు ఉంటారని తెలుసు. తన చుట్టూ ఉన్నవారు బాగా రాణిస్తుంటే వారి కంటే నేను బాగా రాణించాలని పట్టుదలతో చదివానని, దేశంలోని అత్యుత్తమ కళాశాలల విద్యార్థులతో పోటీపడాలని కోరుకున్నానని. కనీసం టాప్ సెవెన్ ఐఐటీల్లో ఒకదానికి ర్యాంక్ వచ్చి సీటు వస్తున్నందనుకున్నానన్నారు. కానీ 36 ర్యాంక్ వస్తుందని ఊహించలేదన్నారు. ప్రతి రోజు అధ్యాపకులు ఇచ్చే మెటీరియల్‌తో పాటు నెట్ లో లభించే మెటీరియల్ ప్రిపేర్ అయ్యానన్నారు. ఈ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉన్నదని దేశంలో ఏ యూనివర్సిటీలోనైనా సీటు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

ఎంపీ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన చంద్రారెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు ఎంపీ శ్రీనివాస్ రెడ్డిని ఒంగోలులోని ఆయన నివాసంలో ప్రముఖ వ్యాపార వేత్త ఇనకొండ చంద్రారెడ్డి, ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అబండాలు అబద్ధపు మాటలు మానుకో



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అబండాలు అబద్ధపు మాటలు మాట్లాడడం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మానుకోవాలని కాంగ్రెస్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు హెచ్చరించారు. మంగళవారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ భవన్‌లో ప్రెస్ మీట్ పెట్టి మంత్రిపై లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు రాజు, సింగిల్ విండో డైరెక్టర్ బండి కుమార్ .పోతుగంటి బాలయ్య, సంఘ కుమార్, అనిల్ పచ్చిమట్ల శ్రీకాంత్ ,దుబల శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డికి ఇవ్వాలి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయబోతున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవిని రెడ్డి సంఘాలలో గత 20 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేసిన రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డికి రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని సిద్దిపేట జిల్లా రెడ్డి సంఘం నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు గవ్వ వంశీధర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా రెడ్డి సంఘం కన్వీనర్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 10 జిల్లాలలో ప్రతి జిల్లా మండలాలలో తిరిగి రెడ్డి సంఘం బలోపేతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించిన బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి కృషి ఏనలేనిదన్నారు. వారికి రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తే పేద రెడ్డిలకు ఎక్కువ మందికి న్యాయం చేస్తాడన్నారు. ఈ సమావేశంలో నాయకులు నిమ్మ మైపాల్ రెడ్డి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, లచ్చమ్మ రామ్ రెడ్డి, చెలుకల మధుసూదన్ రెడ్డి, వంగ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- మంత్రి కొండా సురేఖకు సీఐటీయూ వినతి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, గతంలో జరిగిన సర్వేలో అనర్హుల పేర్లు వచ్చాయని సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖకు రాష్ట్ర అంబేద్కర్ సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ చైర్మన్ భాస్కర్, సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వం మూడు దఫాలుగా సర్వే నిర్వహించి 1550 మందిని ఎంపిక చేసి వారిలో నుంచి 1100 మందిని డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కానీ దీనిలో సొంత ఇండ్లు స్థలాలు, భూములు కలిగిన వారికి స్థానికంగా గుర్తింపు కార్డులు లేని వారికి, ఒకే కుటుంబంలో నుంచి ముగ్గురు నలుగురికి డబుల్ బెడ్రూంలో ఎంపిక చేసినట్లు వారు చెప్పారు. గత 30 సంవత్సరాలుగా స్థానికంగా కిరాయికి నివాసం ఉంటున్న పేదలకు అన్యాయం జరిగిందన్నారు. గతంలో స్థానిక కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కరించలేదని, కావున మంత్రి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి కొండా సురేఖ సిద్దిపేట జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, వెంకట చారి, పద్మ, లక్ష్మి, చంటి, వెంకటేష్, మంజుల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ అధికారుల పల్లె నిద్ర

- ఉదయం 6 గంటలకే బడిబాటలో స్పెషల్ అధికారులు



నవతెలంగాణ-వెల్దుర్తి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ అధికారులు పల్లె బాట పట్టారు. సోమవారం రాత్రి స్పెషల్ అధికారులుగా కొనసాగుతున్న వారు వారికి కేటాయించిన ఆయా గ్రామపంచాయతీలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచిత పుస్తకాలు ఉచిత భోజనం ఉచిత దుస్తులు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని తల్లిదండ్రులకు తెలియజేశారు. వాడవాడల తిరుగుతూ బడి ఈడు పిల్లలను బడిలో ఉండే విధంగా తల్లిదండ్రులు పంపించాలని సూచించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు ఉదయమే బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. ఇన్చార్జ్ ఎంపీడీవో విగ్నేశ్వర్ మన్నె వారి జలాల్పూర్ స్పెషల్ అధికారిగా వెళ్లి రాత్రి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



నవతెలంగాణ-గజ్వేల్

రైతులకు సరిపడా విత్తనాలు, ఫర్టిలైజర్ ఉందని గజ్వేల్ వ్యవసాయ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా పలు దుకాణాలను తనిఖీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కల్తీ విత్తనాలు అమ్మిన, డిమాండ్ ఉన్న విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు రైతులకు విక్రాయించాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని డీలర్లను హెచ్చరించడం హెచ్చరించారు. తప్పనిసరిగా రైతులకు రాశిదు ఇవ్వాలి, విధిగా స్టాక్ బోర్డు, ధరల బోర్డు రైతులకు కనబడే విధంగా ఉంచాలి రైతులను మోసం చేయాలనీ ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు పెడతామని డీలర్లకు తెలిపారు. కల్తీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. గడువు ముగిసిన విత్తనాలు అమ్మిన, లూస్ విత్తనాలు రైతులకు అమ్మినా చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. వ్యసాయ అధికారి నాగరాజు, టాస్క్ పొర్స్ కానిస్టేబుల్‌లు సురేందర్, రమేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను అవమానపరచడం సరైంది కాదు

టీపీసీసీ మెంబర్ ధరిపల్లి చంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇంక అధికారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉన్నారని, మున్సిపల్ కమిషనర్ ను అవమానపరచడం సరైనది కాదని దరిపల్లి చంద్రం అన్నారు. మంగళవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ సోమవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణికి అవమానం జరిగిందని, ఈ సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిషనర్ వేదికపై కూర్చోవాలని, కాని వేదికపైన వేయాల్సిన కుర్చీని వేదిక ముందు కుర్చీ వేసి మహిళ అని చూడకుండా ఈ విధంగా అవమానిస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు వెంటనే కమిషనర్ ప్రసన్న రాణికి క్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయినా వారి ప్రవర్తన మారడం లేదని, ఇంకా అధికార భ్రమలోనే ఉన్నారని ఎద్దేవా చేశారు. క్యాంప్ కార్యాలయంలో ఉన్న కేసిఆర్, హరీష్ రావుల ఫోటోలను వెంటనే తొలగించాలని, లేనియెడల మేమే తొలగిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమాలు, భూ కబ్జాలు బయటపడుతున్నా వారి తీరు మారట్లేదన్నారు.

ఓపెన్ జిమ్ కేంద్రాలపై నిర్లక్ష్యం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని రామసముద్రం చెరువు కట్ట,పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ కేంద్రాలు దుస్థితికి చేరాయి. రామసముద్రం చెరువు కట్టపై ఉన్న ఓపెన్ జిమ్ కేంద్రంలోని పరికరాల్లో సాంకేతిక లోపాలు ఏర్పడ్డాయి. ఓ పరికరం విరిగిపోయింది. కనీసం ఉన్న జిమ్ కేంద్రంలోని పరికరాలను బాగు చేయించకపోవడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది.అధికారులు వెంటనే చర్యలు చేపట్టి మరమ్మత్తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు



డాక్టర్ కృష్ణవేణిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- రూ 50 లక్షల పరిహారం చెల్లించాలి
- బాధితులకు న్యాయం జరగకపోతే ఎమ్మెల్యే, జిల్లా మంత్రులు బాధ్యత వహించాలి
- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కరోళ్ళ రవిబాబు



నవతెలంగాణ-రామాయంపేట

దళిత మహిళ అనే కారణంతో నిర్లక్ష్యంగా వైద్యం చేసి ఎస్తేర్ చావుకు కారణమైన డాక్టర్ కృష్ణవేణిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ కృష్ణవేణి గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించకుండా, ఇష్టానుసారంగా అధిక మోతాదులో మందులు ఇచ్చి ఆమె చావుకు కారణమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ కృష్ణవేణి నిర్లక్ష్యంగా వైద్యం చేసి తల్లి బిడ్డల చావుకు కారణమైందన్నారు బాధితులకు న్యాయం జరిగి, బాధ్యులకు తగు శిక్ష పడాలని, లేనిపక్షంలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మం త్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరి హారం అందించాలని డిమాండ్ చేశారు. సాయి కృష్ణ ఆసుపత్రిలో ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు, బాబు, రామంజి, యాదగిరి,బాబు, దీవెన, సోనీ, ప్రతాప్, పలువురు పాల్గొన్నారు.

గోపాల మిత్రల పిఆర్సి బకాయిల విడుదలపై హర్షం



నవ తెలంగాణ-సిద్దిపేట

పశు గణాభివృద్ధి శాఖలో గోపాలమిత్రలుగా పనిచేస్తున్న 1530 మందికి రూ 7,36,18,560 కోట్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి విడుదల చేయడం పట్ల గోపాల మిత్ర సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సింగం రాజు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గోపాల మిత్రల సంఘానికి కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా వంద రోజుల్లోనే పిఆర్సి బకాయిలు విడుదల చేసిందన్నారు. మిగిలిన సమస్యలు సైతం త్వరలో పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బకాయిలు విడుదల చేసిన ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో పాటు సహకరించిన జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

బెజ్జంకి క్రాసింగ్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ





నవతెలంగాణ-బెజ్జంకి

రాజీవ్ రహదారి రోడ్డు విస్తరణలో తొలగింపునకు గురైన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం పునఃప్రతిష్టాపనకు నోచుకోక కొన్నేళ్లుగా వృథాగా ఉండిపోయింది.విగ్రహన్ని తిరిగి పునః ప్రతిష్టాపకు కృషి చేస్తానని గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కవ్వంపల్లి గ్రామస్తులకు హామీనిచ్చారు.మంగళవారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో పునః ప్రతిష్టించిన సుభాష్ చంద్రబోస్ విగ్రహన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల,గ్రామ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అవిష్కరించారు.అనంతరం గ్రామస్తులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడారు.గ్రామస్తులందరి ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా,ఎమ్మెల్యేగా ఇచ్చిన హామీని నిలుపుకున్నాని కవ్వంపల్లి తెలిపారు.రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల సంక్షేమం,ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన కర్తవ్యంగా పనిచేస్తానని ప్రజల ఆశీర్వాదం ఎల్లవేళల ఉండాలని ఎమ్మెల్యే కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, జిల్లాధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పులి క్రిష్ణ,యువజన మండలాధ్యక్షుడు మంకాల ప్రవీన్,మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్,చిట్టి రాజు,మిట్టపల్లి చెన్నారెడ్డి,గ్రామస్తులు హాజరయ్యారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
బుధవారం | 12 జూన్ 2024 | www.navatelangana.com

బడిబాటలో పాల్గొన్న కలెక్టర్

నవతెలంగాణ-సదాశివపేట



మండలంలోని కోనాపూర్‌లో మంగళవారం నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. అనంతరం గ్రామానికి సంబంధించి, పాఠశాలకు సంబంధించి గ్రామంలోని పలు సమస్యలను గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించి సమస్యలను తొందరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈవో, ఎంఈఓ, ఎమ్మార్వో తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గుంతమర్పల్లిలో మొసలి కలకలం

నవతెలంగాణ-ఝరాసంగం



సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని గుంతమర్పల్లి గ్రామంలో మంగళవారం మొసలి సంచారం కలకలం రేపింది. గ్రామ శివారులోని ఓ నాలాలో ముసలి సంచరి ంచడంతో గ్రామస్తులు, రైతులు ఒకేసారి ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ముసలి ఉన్న ప్రదేశాన్ని గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించామని రెవెన్యూ శాఖ అధికారులు పేర్కొన్నారు. గాలింపు చర్యలో తహసిల్దార్ సంజీవరావు, డిప్యూటీ తహసిల్దార్ యాసిన్ ఖాన్, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, ఆర్ఐ రామారావు ఏఎస్ఐ తదితరులు ఉన్నారు.

రాయికోడ్‌కు నేడు మంత్రి రాక

నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్‌అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేడు(బుధవారం) పర్యటించ నున్నట్టు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు చెప్పారు.



కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని సన్మానించిన కొండాపురం జగన్

నవతెలంగాణ-సంగారెడ్డి

మూడోసారి ఏర్పాటైన ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో తెలంగాణ నుంచి రెండోసారి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బొగ్గు, గనుల శాఖ మాత్యులు గంగాపురం కిషన్ రెడ్డిని..కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను ఢిల్లీలో వారి కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కండువాతో వారిని ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు అట్లూరి రామకృష్ణ, బీజేపీ నాయకులు ప్రసాది రవిశంకర్ ఉన్నారు.



ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి

నవతెలంగాణ-మునిపల్లి

విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలని సంగారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి జ్యోతి స్వయం సహాయక బృందాలకు సూచించారు. మండలంలోని పెద్దచెల్మడ మండలం స్వయం సహాయక బృందాల ద్వారా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసే ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పేరిట విద్యా కమిటీలు ఏర్పాటు చేసి.. వారికి ఉపాధి అందించే విధంగా ఏకరూప దుస్తుల కుట్టే కార్యక్రమాన్ని అప్పగించినట్టు చెప్పారు. ఏపీఎం భాగయ్య వెలుగు సీసీ నాగమణి తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

గాంధీనగర్‌లో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఒకటో వార్డు కౌన్సిలర్ చంద్రయ్య కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గాంధీ నగర్ లో విద్యుత్ స్తంభాలు లేక ఇళ్ళ మీద నుంచి కరెంటు తీగలు లాగడంతో తరచూ విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని.. గత నాలుగేండ్లుగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించలేదని అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ కి రాతపూర్వకంగా వినతి పత్రం అందజేశారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీనగర్లో చాలా ఏళ్లుగా కరెంటు స్తంభాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విద్యుత్ స్తంభాలు మంజూరు చేసి గాంధీనగర్ ప్రజలు ఆదుకోవాలని ఆయన కోరారు.



సర్కార్ బడులకు చేరుకున్న పాఠ్యపుస్తకాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ ఎమ్మార్సీ కార్యాలయంలో 66 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి పాఠ్యపుస్తకాలు.. 23500 నోటు పుస్తకాలు రాగా.. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు వాటిని మంగళవారం పంపిణీ చేసినట్టు మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. కాగా నేటి నుంచి బడులు పున:ప్రారంభం కానున్నాయని.. బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలే బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ బడుల్లో పిల్లలకు అందుతున్న సౌకర్యాలను వివరించి వారిని చైతన్యం చేయాలన్నారు.



డాకూర్ రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని డాకూర్ రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా విత్తనాల ఎంపిక, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు, సేంద్రీయ వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పలు సూచనలు చేశారు. అధిక సాంద్రత పద్ధతి ద్వారా పత్తిసాగు విధానం, కలుపు యాజమాన్యం, చీడపీడల నివారణ, మొక్క పైకి ఎదగకుండా తప్పనిసరిగా మేఫిక్ క్వయిట్ క్లోరైడ్ (చమత్కార్) అనే మందును మూడుసార్లు తప్పకుండా పిచికారి చేయాలని ఆదిలాబాద్ శాస్త్రవేత్త ప్రశాంత్ వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ, మండల వ్యవసాయ అధికారి విజయ రత్న, అందోల్ డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తలు, అభ్యుదల రైతులతో 'రైతునేస్తం'



నవతెలంగాణ-జహీరాబాద్

నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులతో 'రైతునేస్తం' కార్యక్రమం ద్వారా సాగులో మెలుకువల గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ.. ప్రతీ వారం ఒక్కో అంశాన్ని ఎంపిక చేసుకొని ఆ రంగంలో నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవే త్తలు మరియు అభ్యుదయ రైతుల ద్వారా సాగుపై అవగాహన కల్పిస్తు న్నామని.. త్వరలోనే రాష్ట్రంలోని ప్రతీ మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఈ శిక్షణా కార్యక్రమం నిమిత్తం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతులకు కావాలిసిన నూతన సాగు పద్ధతులు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. జహీరాబాద్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని హుగ్గిలి రైతు వేదికలో ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఏడీ బిక్షపతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇంటర్నెట్ సాయంతో..ప్రతీ వ్యవసాయ డివిజన్ పరిధిలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా ఏర్పాటు చేసిన రైతునేస్తం' కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సీజన్‌కు తగ్గట్టుగా పంట సాగులో పాటించాల్సిన మెలుకువలు రైతులకు తెలియపరచారన్నారు. రైతులు పంట సాగు వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. పంటల బీమా, రైతు భరోసా, వ్యవసాయ రుణమాఫీ వంటి కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉంటూ సంబంధిత వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పత్తి సాగులో ఫలానా విత్తనం మాత్రమే కావాలని అడగకుండా బీటీ-2 విత్తనాలను సాగు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ప్రవీణ, లావణ్య, వినోద్ కుమార్, నవీన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, వీరేందర్, సంధ్య, రేణుక, శివప్రియ, సవిత, వేదవతి, సాయిలు, నాగరాణి, భూమేష్ రైతులు కిషన్‌రావు,నర్సింలు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 20న తెల్లాపూర్ మున్సిపల్ భవనం ప్రారంభోత్సవం

- మంత్రి దామోదర్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎంఆర్, మున్సిపల్ పాలకవర్గం

నవతెలంగాణ-రామచంద్రపురం



ఈనెల 20వ తేదీన నిర్వహించ తలపెట్టిన తెల్లాపూర్ మున్సిపల్ పరిపాలన భవనం ప్రారంభోత్సవానికి హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు ఆహ్వానించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే జీఎంఆర్ నేతృత్వంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు మంత్రి దామోదర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. ఆధునిక వసతులతో.. విశాల ప్రాంగణంలో.. పరిపాలనకు అనుగుణంగా మున్సిపల్ భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈనెల 20వ తేదీన మున్సిపల్ భవనం ప్రారంభోత్సవంతో.. గద్దర్ ఆడిటోరియం నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమలను మంత్రి దామోదర చేతుల మీదుగా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రారంలో దొంగల బీభత్సం

- ఆలయ హుండీ, పలు ఇళ్లలో నగదు.. సామాగ్రి, బైకు దొంగతనం

నవతెలంగాణ-పటాన్‌చెరు



రుద్రారంలో దొంగలు బీబత్సం సృష్టించారు. ఆలయం, దుకాణం, ఇళ్లల్లో వరస వరస దొంగతనాలకు పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామంలోని ఓ ఆలయం హుండీ తాళాలు పగలగొట్టి నగదు దొంగలించారు. ఓ ఇంట్లో దొంగతనం చేసి బంగారం, నగదు, సామాగ్రిని ఎత్తుకెళ్లారు. ఆలయ హుండీని గ్రామ సమీపంలోని ప్రభుత్వ హైస్కూల్ వెనక పడేశారు. విషయం తెలుసుకున్న పటాన్‌చెరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలించారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు నిఘా పెంచి దొంగతనాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశ్రామికవాడలో వందపడకల ఆసుపత్రి నిర్మించాలి



నవతెలంగాణ-జిన్నారం

కార్మికుల సంక్షేమం దృష్ట్యా జిన్నారం మండలంలోని పారిశ్రామిక వాడలో వందపడకల ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లిలో మంగళవారం నిర్వహించిన సీఐటీయూ జిన్నారం క్లస్టర్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండల పరిధిలోని బొల్లారం, కాజిపల్లి, బొంతపల్లి పారిశ్రామికవాడల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాన్నారు. వంద పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఫైర్ స్టేషన్ లేకపోవడంతో అగ్ని ప్రమాదాలు నెలకొన్న సందర్భంలో ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు బొల్లారం, బొంతపల్లిల లాంటి ప్రాంతాల్లో ఫైర్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిన్నారం మండల పరిధిలోగల వివిధ పారిశ్రామిక వాడల్లో అనేక సమస్యలు నెలకొన్నా యన్నారు. సదరు సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో ఈఎస్ఐ సమస్యలు తీవ్రంగా ఉన్నాయనీ బొల్లారంలో వంద పడక ఆసుపత్రి, బొంతపల్లి లో 25 పడకల ఆసుపత్రి నిర్మించాలని కోరారు. అలాగే ఈ ప్రాంతంలో ప్రధానంగా రోడ్ల సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. బొల్లారం ప్రాంతంలో అన్ని రోడ్లను సీసీరోడ్లుగా వేయాలని డిమాండ్ చేశారు, పరిశ్రమలన్నింటికీ మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వాలన్నారు. పారిశ్రామిక వాడల ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేని యెడల భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు, భాస్కర్ రెడ్డి, శేఖర్, హుస్సేన్, నరసింహ గౌడ్, సుధాకర్ గౌడ్, సీఐటీయూ శ్రేణుల బృందం పాల్గొన్నారు.

ఘనంగా డాకూర్ మాజీ ఎంపీటీసీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండల పరిధిలోని డాకూర్ మాజీ ఎంపీటీసీ కళాలి రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం రాత్రి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు ఘనంగా నిర్వహించారు. వరంగల్‌లోని పోర్టు గార్డెన్‌లో కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెమెంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆక్సానిపల్లి పీఎస్ఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ శ్రీనివాసరెడ్డి, నాయకులు షేక్‌రెడ్డి, సంజీవయ్య, మల్లేశం, పద్మారావు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బడిబాటపై గ్రామసభ

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని రేజింతల్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంపై మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు, విద్య కమిటీలు, గ్రామ నాయకులతో కలిసి గ్రామసభ నిర్వహించినట్టు పాఠశాల హెచ్ఎం గురునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. రేజింతల్‌లో గ్రామస్తులు, యువజన సంఘాలు ముందుకొచ్చి బడి బయట ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకోవాల్సిన అందరిపై బాధ్యత ఉందన్నారు. ప్రయివేటుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందుతున్నదన్నారు. కాబట్టి బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సఫియా సుల్తానా, లాలయ్య, గ్రామ నాయకులు నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-సంగారెడ్డి



కేంద్ర భూగర్భ, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణుమాధవ్ పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెమలికొండ వేణుమాధవ్ మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త నుంచి రెండోసారి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా కిషన్‌రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించడం గొప్ప విషయమన్నారు. బీజేపీ అధిష్టానం కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డికి క్యాబినెట్ హెూదా కల్పించడం సామాన్య కార్యకర్తకు ఇచ్చిన గౌరవమన్నారు. సామాన్య కార్యకర్తకు సైతం ఉన్నత పదవులు కట్టబెట్టడం బీజేపీలోనే సాధ్యపడుతుందన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన కిషన్ రెడ్డిది మచ్చలేని నాయకత్వమని కొనియాడారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని వేణుమాధవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని మంత్రి చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణలో బలమైన శక్తిగా బిజెపి ఆవిర్భవిస్తుందని మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ఎంపీ సురేష్ షెట్కార్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-జహీరాబాద్

భారీ మెజార్టీతో విజయం సాధించిన అనంతరం జహీరాబాద్ పట్టణానికి మంగళవారం మొదటిసారి వచ్చిన ఎంపీ సురేష్ షెట్కార్‌కు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానం నుంచి బయలుదేరిన ర్యాలీ జాతీయ రహదారి గుండా షెట్కార్ కళ్యాణ మండపం వరకు భాజా భజంత్రీ, బాణా సంచాలతో ఘనంగా సాగింది. చాలా రోజుల తర్వాత విజయం సాధించిన కాంగ్రెస్ శ్రేణులు తమ ఉత్సాహాన్ని చూపించారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నినాదాలు చేస్తూ జెండాలు ఊపుతూ బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, డీసీసీ మాజీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కాజామియా, వివిధ మండలాల అధ్యక్షులు నరసిం హారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రామలింగారెడ్డి, హనుమంతరావు పాటిల్, కిషన్ పవార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లో మహంకాళి శుభా గుప్తా, మురళీకృష్ణ గౌడ్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- విద్యా, వైద్యం అందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని.. విద్య వైద్యం అందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండల పరిషత్‌లో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్క అధికారి నిబద్ధతతో పని చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దన్నారు. ఐదేండ్లు పూర్తి చేసుకున్న ఎంపీటీసీలకు అభినందనలు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో చాలా అవకతవకలు తన దృష్టికి వచ్చా యని.. ఏఈఓ సస్పెండ్ కూడా అయినట్టు గుర్తు చేశారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలా హాజరు, కూలి డబ్బుల విషయం గురించి తెల్సుకున్నారు. లేబర్ కార్డ్ లేని వాళ్ళు పని చేసే విధంగా చూడాలన్నారు.విద్యుత్ శాఖ అధికారులు సక్రమంగా పనిచేయాలని.. విద్యుత్ బిల్లులు జీరో వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతీ స్కూల్‌ని వెరిపై చేయాలన్నారు. ఖాళీలు మరియు రిక్రూట్‌మెంట్ అవసరం ఉన్న స్కూళ్లలో టీచర్ల కొరత లేకుండా చూడాలన్నారు. గత ప్రభు త్వంలో పుస్తకాలు, యూనిఫామ్‌లు చాలా ఆలస్యంగా వస్తుండేవని.. కానీ తమ ప్రభుత్వం వచ్చాక అడ్వాన్స్‌గా వచ్చాయన్నారు. అది తమ ప్రభుత్వ విధానానికి నిదర్శనమన్నారు. మధ్యాహ్న భోజనంపై కూడా దృష్టి పెట్టాలని, మెనూని సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలన్నారు. ఈ కార్య్ర కమంలో గౌరవ శాసన సభ్యులతో పాటు ఎంపీపీ చాందీ బాయ్ చౌహన్, జెడ్పీటీసీ లక్ష్మీ బాయి, ఎండీఓ, ఎమ్ఆర్ఓ, ఎస్ఐ, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని బాలుడి హత్య

- అవుటర్ రింగ్‌రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన పొదల్లో బాలుడి మృతదేహం లభ్యం
- శరీరంపై గాయాలు, మృతదేహం పక్కన లంచ్ బ్యాగు లభ్యం
- క్లూస్ టీంతో వివరాల సేకరణ

నవతెలంగాణ-పటాన్‌చెరు





పారిశ్రామిక వాడలో గుర్తుతెలియని బాలుడి హత్య కలకలం రేపింది. ముత్తంగి ఔటర్ రింగురోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన పొదల్లో గుర్తుతెలియన పదేళ్ల బాలుడు మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముత్తంగి శివారులో గల కండి డస్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన గల రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కనే ఉన్న పొదల్లో మంగళవారం ఓ గుర్తుతెలియని సుమారు పదేండ్ల వయసు గల బాలుడు మృతదేహం ఉన్నదని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పటాన్‌చెరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలను పరిశీలించారు. డీఎస్పీ రవీందర్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి.. ఘటనా స్థలానికి క్లూస్ టీమ్‌ను రప్పించి వివరాలను సేకరిం చారు. ఈ ఘటన మంగళవారం రాత్రి జరిగి ఉండొచ్చని పోలీ సులు అనుమానిస్తున్నారు. బాలుడి శరీరంపై గాయాలు ఉన్నాయి. మెరూన్ కలర్ టీ షర్టు, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతదేహం పక్కల లంచ్ బ్యాక్ పడి ఉంది. బాలుడిని ఎవరైనా హత్య చేసి ఇక్కడ పడేసారా లేక యాక్సిడెంట్, పలు కోణాల్లో పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు.బాలుడి ఆచూకీతెలిస్తే 8112656724/ 8712656725 ఎస్సై రాజేష్‌నాయక్, 7388869996 పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

బ్లాక్‌లో పత్తి విత్తనాలు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట, మునిపల్లి మండలాల్లో బ్లాక్ మార్కెట్లో పత్తి విత్తనాలు అమ్ముతున్నారని.. రైతుల జీవితాలతో చెలగా టమాడుతున్న డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రైతుల అవకాశాన్ని తీసుకొని పత్తి దిగు బడి ఎక్కువ వచ్చే విత్తనాలను మార్కెట్లో ఉన్న డీలర్లు బ్లాక్ మార్కెట్లో అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నారని పార్టీ నాయకులు మండిపడ్డారు. గతేడాది ఆద్య, రేవంతు, పత్తి విత్తనాలు వేయడంతో ఎక్కువ పత్తి దిగుబడి రావడం వలన ఇప్పుడు రైతులు అలాంటి విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారు. కానీ మార్కెట్లో డీలర్ అందరూ కుమ్మక్కై ఆ విత్తనాలను బ్లాక్‌లో అమ్ముతున్నారని.. ప్రభుత్వం ద్వారా రూ.850 ఉంటే బ్లాక్‌లో రెండు వేల నుంచి రూ.2500 వరకు అమ్ముతున్నారని ఆరోపించారు. డీలర్ల స్వలాభం కోసం రైతులను మోసం చేస్తున్న పరిస్థితి సదాశివపేటలో ఉన్నద న్నారు. ఇంత పెద్ద రైతుల దగ్గర నుంచి డీలర్లు దోచుకుంటున్నా.. వ్యవసాయ అధికారులు మాత్రం చూచిచ నట్టు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.వ్యవసాయ అధికారుల నిఘా ప్రతీ డీలర్ షాప్ పైన ఉండాలన్నారు. ప్రతీ డీలర్ షాపు, గోదాములు కూడా వ్యవసాయ అధికా రులు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్లో విత్తనాలు అమ్ముతున్న డీలర్ పైన నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మండలంలోని ఆయా పాఠశాలల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండల విద్యాధికారి దశరథ్ అన్నారు. అంతారం,పెద్ద చల్మడ గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న వివిధ అభి వృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పాఠ శాలలు ప్రారంభం అవుతున్నందున పనులు వెంటనే పూర్తి చేయాలని కమిటీకి సూచించారు. ఆయన వెంట పీఆ ర్‌పీఈ మధుకర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలినడకన ఏడుపాయలకు పవన్ అభిమానులు

- అభిమానం చాటుకున్న బందాపోతుగల్ జనసైనికులు



నవతెలంగాణ-చిలిపిచేడ్

ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలవడంతో చిలిపిచేడు మండలంలోని బండపోతుగల్ గ్రామానికి చెందిన యువకులు కాలినడకన మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ మాత వద్దకు మంగళవారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో వెలుబడిన ఫలితాలకుగాను జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురంలో భారీ మెజార్టీతో (70,279) గెలుపొందిననందున పాదయాత్ర చేస్తున్నామని వారు తెలిపారు. పవన్ కళ్యాణ్ గెలుపు సంతోషకరమని, హేళన చేసిన జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, పెంటయ్య, అంజి, కృష్ణ, సతీష్, శివ, బాలు, మల్లేశంలు పాల్గొన్నారు.

తై బజార్ వేలంపాట రూ.7,35,500లు

- ఈవో బలరాం రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో బలరాం రెడ్డి అధ్యక్షతన మంగళవారం 2024-25 సంవత్సరానికిగాను తై బజార్ వేలంపాట నిర్వహించారు. కోదండ శేఖర్ గౌడ్ రూ.7,35,500లకు పాట పాడి కైవసం చేసుకున్నాడు. ప్రతి శనివారం జరిగే సంతలో తైబజార్ వసూలు చేసుకునే అవకాశాన్ని శేఖర్ గౌడ్‌కు కల్పించినట్లు ఈవో బలరాం రెడ్డి తెలిపారు. పాట పాడిన మొత్తంలో 50% గ్రామ పంచాయతీలో చెల్లించాలని సూచించారు. మిగతా 50 శాతం విడతల వారిగా చెల్లించాలని తెలిపారు. ఎలాంటి అలజడులు లేకుండా తైబజార్ వసూలు చేసుకోవాలని సూచించారు. ఏ దుకాణం వద్ద ఎంత తీసుకోవాలో రేట్లు చదివి వినిపించారు.

మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు స్వీకరణ

నవతెలంగాణ-కౌడిపల్లి

జిల్లాలోని మెదక్, కౌడిపల్లి గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ఒకటవ తరగతిలో ప్రవేశాలకు, 2 నుంచి 5వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఎస్టీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదం ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేస్తామన్నారు. ఆసక్తిగల ఎస్టీ బాలికలు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. కౌడిపల్లి, మెదక్ మండలాలకు చెందిన విద్యార్థినులకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సీట్లు మిగిలిన పక్షంలో ఇతర మండలాల వారికి అవకాశం ఇస్తామన్నారు. ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులు ఐదు సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు ఆధార్ కార్డ్, జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొని దరఖాస్తు జూన్ 18లోగా సమర్పించాలన్నారు. మెదక్ మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30 సీట్లు, ఐదవ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. కౌడిపల్లి మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30, రెండవ తరగతిలో 6, ఐదవ తరగతిలో 3 సీట్లు ఉన్నాయన్నారు. విద్యార్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మినీ గురుకులాల్లో సీబీఎస్ఈలో విద్యాబోధన ఉంటుందని చెప్పారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని సంగారెడ్డి వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆలయ 13వ వార్షికోత్సవ ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాలకి ఎమ్మెల్యే సునీత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, నాయకులు సత్యం గౌడ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు గోడ రాజేందర్, బుచ్చేష్ యాదవ్‌లు వేరువేరుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు హాజరైన వారికి నిర్వాహకులు శాలువాలతో సన్మానం చేశారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు మంగళవారం ఆలయంలో జమదగ్ని రేణుక ఎల్లమ్మల కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. అంతేగాక ఆలయ పూజారి మురళీధర్ శర్మ వేదమంత్రాల మధ్యన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ గౌడ సంఘం సభ్యులు విజయ్ గౌడ్, రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

కళాశాల ఉపాధ్యాయ బృందం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం మంగళవారం ఉదయం మండలంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ఇంటింటికీ వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా కళాశాల ఏర్పాటు చేసి పదకొండు సంవత్సరాలు పూర్తి అయ్యాయని, 2023-24 సంవత్సరానికిగాను తమ కళాశాల మెదక్ జిల్లాలో రెండవ స్థానం సాధించడం మండలానికే గర్వ కారణమన్నారు. ప్రభుత్వ కళాశాలలో నిపుణులైన లెక్చరర్‌లతో విద్యాభ్యాసం చేయిస్తారని, ప్రైవేట్ కళాశాల కంటే ఎంతో మెరుగ్గా ఉత్తీర్ణత శాతంతో జిల్లాలో రెండో స్థానం సాధించామని, దీనిని బట్టి విద్య నాణ్యతను అర్థం చేసుకోవచ్చున్నారు. మండలంలోని కళాశాలలో విద్యార్థుల విద్యకు అవసరమైన అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, పిల్లలు తమ బంగారు భవిష్యత్తు కొరకు నార్సింగి ప్రభుత్వ కళాశాలలో చేరాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య



నవతెలంగాణ-కోహెడ

నిరాధారమైన ఆరోపణలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజలతో మమేకమై ఉన్నారన్నారు. మంత్రి పొన్నం రాష్ట్ర అభివృద్ధికి పనిచేస్తుంటే కావాలనే ఎమ్మెల్యే అనుచిత వాఖ్యలు చేస్తున్నారన్నారు. మంత్రికి లభిస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే తన తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, పాల్గొన్నారు.

జులై 7న వరంగల్‌లో మాదిగల ఆత్మగౌరవ కవాతు



నవతెలంగాణ- గజ్వేల్

జులై 7న వరంగల్లో మాదిగల ఆత్మగౌరవ కవాతు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ మాదిగ తెలిపారు. మంగళవారం గజ్వేల్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో నిర్ణయించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వరంగల్ జరిగే కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా జూలై 30 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరశురాములు, కృష్ణ, రాములు, యాదగిరి, శ్రీహరి సింధు, స్వామి, కరుణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

- జక్కపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్









నవతెలంగాణ-నర్సాపూర్

ప్రతి తల్లిదండ్రి బడీడు పిల్లలను బడిలో చేర్పించి చదివించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం ఉదయం నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని అధికారులతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. చదువుకోవడం వల్ల ప్రతి ఒక్కరికి జ్ఞానం పెంపొందుతుందని ప్రపంచాన్ని జయించవచ్చని సూచించారు. బడీడు పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి జక్కపల్లి ఆదర్శ పాఠశాలలో కలెక్టర్ రాహుల్ రాజ్ పల్లెనిద్రలో భాగంగా బస చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ కమలాద్రి, ఎంపీడీవో మధులత, మండల విద్యాధికారి బుచ్యా నాయక్, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీఎం గౌరీ శంకర్, మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి శ్రీనివాస్, గ్రామస్తులు మహేష్ గౌడ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బడిబాటలో భాగంగా చేగుంట గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, వాటిని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండలం నోడల్ ఆఫీసర్ నీరజ, గ్రామపంచాయతీ ఈవో నాగభూషణం గౌడ్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి, శ్రీనివాస్, సుమతి, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, రేఖా మనోహర్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని పెద్ద శిరంపేట తహశీల్దార్ గ్రేసీ బాయ్ అన్నారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరం పేటలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటేశం ప్రధానోపాధ్యాయులు విట్టల్ రాజేశ్వరరావు మారుతి ఉపాధ్యాయులు సుధీర్ దయానంద్ సిద్ధి రాములు లక్ష్మణ్ ప్రమోద్ రామకృష్ణ గౌడ్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్, నార్సింగి ప్రత్యేక అధికారి, ఎంపీఓ నరేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశానుసారం సోమవారం రాత్రి తాను, కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు పల్లె నిద్రలో భాగంగా పాఠశాలలో నిద్రించి తెల్లవారు జామున బడి ఈడు పిల్లల ఇళ్లకు వెళ్ళామన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో కలిసి వారికి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రత్యేక పరీక్షలలో ఉత్తీర్ణులు అయిన నిపుణులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, బడి యూనిఫాం, రుచికరమైన పౌష్టిక ఆహారం మధ్యాహ్న భోజనంలో అందిస్తారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు విద్యతో పాటు ఆటలు, విజ్ఞానం, కంప్యూటర్ పరిజ్ఞానం, తదితర అంశాలపై కూడా శిక్షణ ఇస్తారని, ఇది వారి బంగారు భవితకు పునాది అవుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఏడు పదవ తరగతి పరీక్షల్లో ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎక్కువ అని, ప్రైవేట్‌కు ధీటుగా విద్యను అందించడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్, ఎంపీఓ నరేష్, ఉపాధ్యాయులు పూర్ణచంద్రరావు. దీప, స్వప్న, సరిత, లత, పుష్పలత, రామకృష్ణ, వెంకటేశం, వెంకటేశ్వర శర్మ, స్వామి, శివ రాములు, ఎల్ ప్రసాద్, టి కిషన్, రమేష్, అశోక్, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- జిల్లా విద్యాధికారి డాక్టర్. రాధా కిషన్



నవతెలంగాణ-కొల్చారం

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాధికారి డాక్టర్. రాధా కిషన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అంసానిపల్లి, పోతంశెట్టిపల్లి గ్రామాల్లో మంగళవారం మండల విద్యాధికారి నీలకంఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటి ప్రచారంలో భాగంగా మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు విద్య పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. బడీడు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పొద్దార్, మధుకర్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లేశం, సంగయ్య, శ్రీనివాస్, పోచయ్య తులసి, కమల, జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి అరుంధతి, సిఆర్పిలు సాయికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బడిడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

- మెదక్ డిడబ్ల్యూఓ బ్రహ్మాజీ





నవతెలంగాణ-చేగుంట

బడిడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి తల్లిదండ్రి సహకరించాలని మెదక్ డిడబ్ల్యూఓ బ్రహ్మాజీ అన్నారు. మండల పరిధిలోని వడియారం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడి బాట కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, మెదక్ డీడబ్లుఓ బ్రహ్మాజీ హాజరయ్యారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికీ వెళ్లి అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలలో చేరే ఈడు కలిగిన పిల్లల తల్లిదండ్రులతో కలిశారు. ప్రభుత్వ పాఠశాలలో నిపుణులైన ఉపాధ్యాయులతో విద్య అందిస్తారని, ప్రైవేటుకి ధీటుగా విద్యను అందిస్తారన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంతో పాటు పౌష్టిక ఆహారాన్ని మధ్యాహ్న భోజనంలో అందజేస్తారు అని వివరించారు. తమ పిల్లల బంగారు భవిత కొరకు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఐసీడీఈస్ సూపర్వైజర్ సువర్ణశైని, పంచాయితీ కార్యదర్శులు, అందన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

నేటి సమాజంలో కరాటే అమ్మాయిలకు ఎంతో మేలు

- కరాటే మాస్టర్ దినకర్



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే అఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెదక్ జిల్లాస్థాయి కరాటే బెల్ట్ ఎగ్జామ్‌ను నిర్వహించినట్లు కరాటే మాస్టర్ దినాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ బెల్ట్ ఎగ్జామ్‌కు చీఫ్ ఎగ్జామినర్‌గా రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే అఫ్ ఇండియా వ్యవస్థాపకులు, కరాటే సీనియర్ మాస్టర్ నగేష్ మాస్టర్ ఈ బెల్ట్ ఎగ్జామ్‌కు అబ్జర్వర్‌గా విద్యాసాగర్ వ్యవహరించారని తెలిపారు. ఈ కరాటే బెల్ట్ ఎగ్జామ్‌లో సుమారు 50 మంది విద్యార్థులు వివిధ మండలాల నుంచి వచ్చినట్లు వారు తెలిపారు, ఈ బెల్ట్ ఎగ్జామ్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు పసుపు బెల్ట్ విభాగంలో విగ్నేష్, మనీష్, మణిదీప్, జాశ్వంత్, సాయి రూశిక్, మనస్విని, శివ, ఆరంజ్ బెల్ట్ విభాగంలో హర్షియా, హరిణి, తణ్మయి, లోకేశ్వరి, హర్షద్, అనురాగ్, నిశ్వంత్, గ్రీన్ బెల్ట్ విభాగంలో వింధ్య, విస్మయ్య, సుదీష్, బ్లూ బెల్ట్ విభాగంలో పూజిత, సాయిచరణ్, పర్పుల్ బెల్ట్ విభాగంలో శ్రీ వర్ధన్, తన్వి బ్రౌన్ 3 బెల్ట్ విభాగంలో సుహానిక, పృద్విక, హానిష్క చారి బ్రౌన్ 2బెల్ట్ విభాగంలో నిశ్వత, కార్తీక్, బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఝన్సీ లు ఉత్తీర్ సాధించినట్లు వారు తెలిపారు. ఈ బెల్ట్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ నగేష్ మాస్టర్ బెల్ట్ ప్రధాన్యం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో కరాటే నేర్చుకోవడం అమ్మాయిలకు ఎంతో అవసరమన్నారు. అదేవిధంగా కరాటే ఎస్‌జీఎఫ్ఐ యూనివర్సిటీ, ఆసియ, ఓలంపిక్‌లో కూడా కరాటే ఉన్నదని వారు గుర్తు చేశారు. కరాటే నేర్చుకోవడం వలన విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీతన్య సిరి, అబ్దుల్లా, అంకిత్, విశిష్ఠ రాజ్, స్వరూప్, మనివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిని కలిసేందుకు వెళ్లిన మండల నాయకులు



నవతెలంగాణ-తొగుట

ఎంపీగా ఎన్నికైన రఘునందన్ రావును కలిసేందుకు వెళ్లామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభిషన్ రెడ్డి తెలిపారు. మంగళవారం బీజేపీ నాయకులు మండలం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు భారీగా తరలి వెళ్తున్న సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ గడీల కోటను బద్దలు కొట్టి భారీ మెజారిటీతో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విజయం సాధించడం హర్షణీయమన్నారు. మెదక్ ఎంపిగా ఎన్నికై మోడీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని మెతుకు సీమకు తిరిగి వస్తున్న సందర్భంగా ఎంపీ మాధవ నేని రఘునందన్ రావుకు ఘన స్వాగతం పలకడానికి వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, చంద్ర శేఖర్ గౌడ్, పరమేష్ పాల్గొన్నారు.

ఆహ్లాదం కాదు.. అసహ్యం

- లక్షలు వెచ్చించి నిర్వహణ వదిలేశారు.



నవతెలంగాణ-దుబ్బాక

ఆహ్లాదాన్ని పంచాల్సిన చిల్డ్రన్స్ పార్కు..విరిగిపోయిన, ఊడిపోయిన పరికరాలతో అసహ్యాన్ని తలపిస్తోంది. తుప్పు పట్టిన ఆట పరికరాలు, వాటి చుట్టూరా ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడింది. తమ పిల్లలతో సరదాగా కాసేపు గడపాలని ఎంతో ఆశతో వస్తున్న తల్లిదండ్రులకు నిరాశ తప్పడం లేదు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని రామసముద్రం చెరువు కట్టపై "సుందరీకరణ" పనుల్లో భాగంగా అప్పటి ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చేతుల మీదుగా ఎస్ డీఎఫ్ నిధులు రూ.50 లక్షల వ్యయంతో 20 /07/ 2019 న ప్రారంభించడం జరిగింది.పిల్లలు ఆడుకోవడానికి ఓ ప్లే జోన్ ను ఏర్పాటు చేశారు.పిల్లలు సరదాగా గడిపెందుకు గుర్రపు బొమ్మ, ఉయ్యాల, జంట బల్ల, జారుడు బల్ల వంటి ఎన్నో ఆట పరికరాలను బిగించారు.అయితే గత ఏడాది



కాలంగా పరికరాలన్నీ ఊడిపోయి అంద విహీనంగా కనిపిస్తున్నాయి.ఎంతో ఆశతో తమ పిల్లల్ని వెంట తీసుకొచ్చిన తల్లిదండ్రులకు నిరాశ ఎదురవుతుంది. లక్షలు వెచ్చించి నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల మున్సిపల్ అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కూర్చునేందుకు వేసిన సిమెంట్ బల్లల పక్కన, చిల్డ్రన్స్ పార్క్ చుట్టూరా ముళ్ళ కంపలు, పొదలు, పిచ్చి మొక్కలు పెరిగాయి. ఆహ్లాదాన్ని పంచే పూలు,పండ్ల మొక్కలు లాంటివి లేకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. అటు పక్కనే ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలు సైతం పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. పన్నుల వసూల్లలో జబర్దస్త్ ప్రదర్శిస్తున్న మున్సిపల్ అధికారులు ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని పంచే ఇలాంటి ప్లే జోన్, ఓపెన్ జిమ్ పరికరాల్ని బాగు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు ఇకనైనా స్పందించి మరమ్మతులు చేయించాలని పట్టణవాసులు కోరుతున్నారు.



బీసీ బాలికల గురుకుల కళాశాలకు సొంత భవనం కేటాయించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పోతారం గ్రామంలోని మహాత్మ జ్యోతిరావుఫూలే బాలికల పాఠశాల, కళాశాలకు సొంత భవనం కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ కోరారు. గత ఆరు సంవత్సరాలుగా అద్దె భవనంలో కొనసాగుతుందన్నారు. దీంతో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం పాఠశాల కళాశాలగా మారినప్పటికీ సరిపడు తరగతి గదులు లేక విద్యార్థినిలను వర్గల్ బిసి గురుకుల పాఠశాలకు అనుసంధానం చేశారని తెలిపారు. ఈ ఏడాది అడ్మిషన్లను ఇక్కడ చేర్పించుకుని తరగతులు, హాస్టల్ వసతి కోసం వర్గల్ బీసీ గురుకులకు పంపిస్తున్నారని పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంతంలో ఉన్నటువంటి కళాశాల పూర్తిగా వర్గల్ కు వెళ్లిపోతుందని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారన్నారు. స్థానిక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించి వెంటనే స్పందించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన



నవతెలంగాణ-రాయపోల్

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించడం జరుగుతుందని దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తాండ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుంది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను ప్రభుత్వమే అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయబడుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి స్వాగతం పలికేందుకు వెళ్లిన బీజేపీ నాయకులు



నవ తెలంగాణ-సిద్దిపేట

మెదక్ ఎంపిగా ఎన్నికైన రఘునందన్ రావు డిల్లీకి వెళ్లి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి హైదరాబాద్‌కు వచ్చిన ఆయనకు స్వాగతం పలకడానికి సిద్దిపేట నుంచి బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తోడుపునూరి వెంకటేశం, బిజెపి కౌన్సిలర్ కొత్తపల్లి వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ బసంగారి వెంకట్, సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి భోగి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు అంబటిపల్లి శ్రీనివాస్, మోతుకు శ్రీనివాస్ ముదిరాజ్, టౌన్ ప్రధాన కార్యదర్శులు కెమ్మసారం సంతోష్ కుమార్, బొడ్డు సునీల్, పిట్ల నరేష్ , బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పుల్లయ్య గారి వెంకట్ గౌడ్, గుండం లక్ష్మారెడ్డి, చెంది సత్యనారాయణ, పట్టణ అధికార ప్రతినిధి గరిపల్లి సాయిబాబా, పట్టణ కార్యదర్శులు రాగారం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు దొంతుల సురేష్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు సుతారి కార్తీక్, వీరారెడ్డి, బొల్లు ప్రకాష్, వెంకట్రావు, యాదగిరి, రాహుల్, కొండూరి మహేష్, ఇప్పకాయల శ్రీహరి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహంకాళి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్‌లో గల మహంకాళి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆలయ నిర్వహకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం చండీహోమం ,శ్రీ సూక్త అష్టోత్తర అభిషేకం ,అమ్మవారి విశేష అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాకాళి దేవాలయ కమిటీ నిర్వహకులు మొర్సు ప్రశాంత్ రెడ్డి, నరసింహ రెడ్డి, మొర్సు చంద్రశేఖర్ రెడ్డి, విబిషన్ రెడ్డి, నవీన్ రెడ్డి, నాయకులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,తదితరులున్నారు.

ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవాలి

నవతెలంగాణ-గజ్వేల్



ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రతి రైతు ఆనందంగా ఉండాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మంగళవారం 11కోట్ల 11లక్షల 11వేల లిఖిత అమృత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించి పూజించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసినట్లయితే పంటలు పండుతాయన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ అని, అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా అస్థవ్యస్థంగా మారుతుందన్నారు.

స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ మంగళవారం ఉదయం స్టేడియంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించారు. అక్కడున్న ఏర్పాట్లను తిరిగి చూశారు. నీటి శుభ్రతను పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి నాగేందర్ స్విమ్మింగ్ పూల్‌కు సంబంధించిన వివరాలను ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ పూల్ కాంట్రాక్టర్, నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బకాయి ఉన్న డిఏలను విడుదల చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న డిఏలను విడుదల చేయాలని జిల్లా కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేసినట్టు టీఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డిలు తెలిపారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలను సజావుగా నిర్వహించిన ఉద్యోగులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నూతన ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి ఉద్యోగస్తులందరూ కృషి చేస్తున్నారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగులు ఎంతో కష్టపడి సిద్దిపేట జిల్లాను అన్ని రంగాలలో ముందుంచి ఈ రోజు భారతదేశంలోనే ఒక ఆదర్శవంతమైన జిల్లాగా నిలిపారన్నారు. జిల్లా సమస్యలను మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, అలాగే హెడ్ ఆఫీస్‌లో ఉన్న సమస్యలను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడికి సిద్దిపేట జిల్లా తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగులకు పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని, ఈ హెచ్ ఎస్ సౌకర్యం కల్పించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని, ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను తెలంగాణకు తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా టిఎన్జీవోస్ సంఘానికి కలెక్టరేట్ వద్ద రెవెన్యూ సంఘానికి కేటాయించిన విధంగా ఐదు ఎకరాలు కేటాయించాలని, సిద్దిపేట జిల్లా ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, 317 జీవోలో ఉన్న సమస్యలను అతి త్వరగ పరిష్కరించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సహాధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



14న వారసంత వేలం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పశువుల, కూరగాయల వారసంత 2024-25 ఏడాది నిర్వహణకు ఈ నెల 14న గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణం వద్ద వేలం నిర్వహిస్తున్నట్టు పంచాయితీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఆసక్తిగలవారు పశువుల సంతకు రూ.20 వేలు, కూరగాయల సంతకు రూ.12 వేలు ముందస్తు ధరవాతుగా చెల్లించి వేలంలో పాల్గొనాలని పంచాయితీ కార్యదర్శి తెలిపారు.

కేంద్ర మంత్రులతో అభివృద్ధి

- బీజేపీ నాయకులు ఐల మహేందర్

నవతెలంగాణ-గజ్వేల్



కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడంతో తెలంగాణకు కిషన్ రెడ్డి, బండి సంజీవ్‌కు మంత్రి పదవులు రావడంతో తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని మండల బీజేపీ నాయకులు ఐల మహేందర్ అన్నారు. మంగళవారం ఆయన ఇంటిలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్లో ఇద్దరికీ చోటు లభించడం తెలంగాణకు మంచి శుభ పరిణామమన్నారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి మెదక్ పార్లమెంటు పరిధికి రఘునందన్ రావు నిధులు తీసుకొస్తారన్నారు. గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనన్నారు. ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. స్థానిక సంస్థలలో ఎన్నికల్లో బీజేపీ మరింత బలపడుతుందన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ -నంగునూరు



ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సిద్దిపేట టాస్క్ ఫోర్స్, రాజగోపాలపేట పోలీసులు వెల్లడించారు. మంగళవారం తెల్లవారుజామున నంగునూరు మండలం ఖాతా పెద్ద వాగు పరిసర ప్రాంతాల నుంచి నంగునూరుకు వల్లెపు అనిల్, చామంతుల రమేష్ ఇరువురు ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, రాజగోపాలపేట పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. రాజగోపాలపేట ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన,పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్‌కు సమాచారం అందించాలని కోరారు.

నేడు గజ్వేల్ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవ తెలంగాణ -గజ్వేల్

విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో బుధవారం రోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని గజ్వేల్ విద్యుత్ శాఖ ఏఈ మారుతి తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని బాలాజీ ఎన్ క్లేవ్, సిరి ఎన్ క్లేవ్, లక్ష్మీప్రసన్ననగర్, కోర్టు ఏరియా, టీవీఎస్ గల్లీ, శివాలయం గల్లీ ఏరియాల్లో ఉదయం 6 గంటల నుంచి 8:45 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. అనంతరం సంతోష్ థియేటర్ ఏరియా, రాజిరెడ్డిపల్లి, బీడీ కాలనీ, ధనలక్ష్మి కాలనీ, మహతి స్కూల్ ఏరియా, పిడిచెడ్ రోడ్డులో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఏఈ కోరారు.

పత్తి విత్తనాన్ని న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో విత్తుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగుచేసే రైతులు పత్తి విత్తనాన్ని న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో విత్తుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు విజయ్, డా.పల్లవి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఇప్పలగూడెంలో గ్రామంలో రైతు నాగిరెడ్డి పోలంలో న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో పత్తి విత్తనాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పద్ధతిలో వేసుకోవడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవచ్చని మొలక శాతం కూడా పెరుగుతుందన్నారు. విత్తేటప్పుడు ఎరువులు కూడా వేసుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలోని 42 ఎకరాలలో న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో పత్తి విత్తనాలను వేశామన్నారు. ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు ,పూత తొందరగా 20 నుంచి 30 వరకు వస్తున్నాయన్నారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని, ఎకరాకు 25-30 కేజీల యూరియా 15 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ ప్రతినిధులు మనోజ్ వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రైతు నాగి రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామ సభ

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని మర్కుక్ తహశీల్దారు, చేబర్తి గ్రామ ప్రత్యేక ఆధికారి చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను చేబర్తి కాంప్లెక్స్ హెచ్‌ఎం శంకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జూన్ 3 నుంచి 19 వరకు నిర్వహించబడుతుందన్నారు. అన్ని ఆవాసాలలో బడి వయస్సు పిల్లలను గుర్తించి వారిని సమీపంలోని పాఠశాలల్లో చేర్పించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రాథమికంగా పాఠశాల నమోదును పెంపొందించడంపై దృష్టి సారిస్తున్నామన్నారు, ప్రజల భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం అవుతయన్నారు. సమర్థవంతమైన పాఠశాల విద్యలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. ఉచిత ద్విభాషా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అందించే సదుపాయాలతో సహా వివిధ తరగతి గది సౌకర్యాలు , ప్రయోజనాల గురించి గ్రామ సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఐడీసీ ఏఈ రాజేష్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, అమ్మ అదర్శ పాఠశాలల చైర్మన్లు పెద్దగిల్ల సౌందర్య, చాట్లపల్లి అఖిల, ఉపాధ్యాయులు షాబోద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ స్వామి, సిఎలు, మహిళల సంఘాల సభ్యులు, తదితరులున్నారు.

రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ బద్దూరికి కేటాయించాలి

- మండల రెడ్డి సంఘ నాయకుల మద్దతు

నవతెలంగాణ-బెజ్జంకి



రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ చైర్మన్‌గా బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డికి అవకాశం కల్పించాలని మంగళవారం మండల రెడ్డి సంఘ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత 23 ఎండ్లుగా బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ నిబద్దతతో పనిచేస్తున్నాడని, బద్దూరికి రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డిని రెడ్డి జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కోరారు. మండల రెడ్డి జేఏసీ యువత అధ్యక్షుడు మిట్టపల్లి చెన్నారెడ్డి, సిద్దిపేట జిల్లా రెడ్డి జేఏసీ సీనియర్ నాయకుడు పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,ఒంటెల సంపత్ రెడ్డి,జంగిటి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

రైతు నేస్తంను సద్వినియోగ పర్చుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలు ఇస్తుందని, ఈ కార్యక్రమాన్ని రైతు లందరూ సద్వినియోగం చేసుకోవాలని ములుగు వ్యవసాయ సంచలకులు అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, రైతులందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గోపిలు మాట్లాడుతూ రాబోవు సీజన్‌కు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ పంటల సాగులో మెలుకులకు సంబంధించిన వివిధ అంశాల గూర్చి ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు చర్చించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి సేంద్రియ వ్యవసాయం పై తన అనుభవాల్ని రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ సంచలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ ఆధికారి టి. నాగేందర్ రెడ్డి , వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్, భాను శ్రీ, రైతులు సుధాకర్ రెడ్డి, తదితరులున్నారు.

మూడు దశాబ్దాల అపూర్వ సమ్మేళనం

- ప్రకృతి రక్షకునికి,గురువులకు సత్కారం

నవతెలంగాణ-దుబ్బాక



వారంతా ఒకే పాఠశాలలో చదువుకున్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు అంటూ ఉరుకులు పరుకుల ఈ ప్రయాణంలో మూడు దశాబ్దాల తర్వాత వారంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఒకే వేదికను పంచుకున్నారు. తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లాదుబ్బాక పురపాలిక పరిధిలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో లచ్చపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993- 94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయంగా అ"పూర్వ" సమ్మేళనం నిర్వహించారు. ఇన్నేళ్ల తర్వాత కలుసుకోవడంతో భావోద్వేగాలకు లోనయ్యారు. వారికి విద్యాబుద్ధులు చెప్పిన గురువులు సిద్దిపేట ఎంఈఓ సత్తు యాదవ రెడ్డి, రిటైర్డ్ టీచర్లు జగదయ్య, వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, రాజేశ్వర్, శ్రీనివాస్, రమణ, సాబీర్ పాషలను సత్కరించి పాదాభివందనం చేశారు. అనంతరం లచ్చపేటకు చెందిన ప్రకృతి రక్షకుడు పొలాస నర్సయ్యను సన్మానించారు. ఆయన సేవలను కీర్తిస్తూ రూ.2516, దివంగత డాక్టర్ "బచ్చు పద్మనాభం జ్ఞాపకార్థం" ఆయన కుమారుడు డాక్టర్ బచ్చు దీపక్ రూ.5001లను నర్సయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తీరు మార్చుకోని సిబ్బందిపై చర్యలు చేపట్టాలి

- సీపీఐ నాయకుల డిమాండ్
- సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రమందజేత

నవతెలంగాణ-బెజ్జంకి



సమయపాలన పాటించడంలో తహసిల్ కార్యలయ సిబ్బంది తీరు మారడం లేదని..తీరు మార్చుకోని సిబ్బందిపై పై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.మంళవారం మండల కేంద్రంలోని తహసిల్ కార్యలయాన్ని సీపీఐ నాయకులు సందర్శించి పరిశీలించారు.సమయపాలన పాటించని ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్‌పై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సీనియర్ అసిస్టెంట్ కు సీపీఐ నాయకులు వినతిపత్రమందజేశారు.సీపీఐ నాయకులు రూపేశ్, మహేందర్, మధు, మహేశ్ పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో నేడు బడుల పునః ప్రారంభం

- పారంభానికి ఏర్పాట్లు పూర్తి
- బడులకు చేరిన పాఠ్య,నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్..
- పాఠశాల గదులను శుభ్రపర్చిన సిబ్బంది

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రభుత్వ విద్యను మరింత పటిష్టం చేయడానికి మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం ముందస్తుగా అమ్మ ఆదర్శ పాఠశాల పేరునా చేపట్టిన మరమ్మత్తు పనులు మండలంలోని అయా పాఠశాలల్లో అసంపూర్తిగా దర్శనిమిస్తూ చివరి దశకు చేరుకున్నాయి.పాఠశాలల్లో అసంపూర్తి మరమ్మత్తు పనులతోనే పాఠశాలలను నేడు పునః ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మంగళవారం మండలంలోని అయా ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదులను సిబ్బంది శుభ్రపరిచారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్యనోట్ పుస్తకాలు, యూనిఫామ్స్ అయా పాఠశాలలకు చేరి పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉన్నాయని ఎంఈఓ పావని తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక పట్టివేత

నవతెలంగాణ-చేర్యాల

నంగునూరు మండలం ఖాతా గ్రామ వాగు నుంచి సోమవారం రాత్రి చేర్యాలకు అక్రమంగా తరలిస్తున్న 3 ట్రాక్టర్ల ఇసుకను పట్టుకొని కార్యాలయానికి తరలించినట్టు తహసీల్దార్ సమీర్ హమ్మద్ మంగళవారం తెలిపారు.



అక్రమంగా డంపు చేసిన ఇసుక వేలం

చేర్యాల మండల పరిధిలోని కమలాయపల్లి గ్రామంలో అక్రమంగా డంపు చేసిన 15 ట్రాక్టర్ల ఇసుకను బుధవారం ఉదయం 11 గంటలకు వేలం వేస్తున్నట్టు తహసీల్దార్ సమీర్ హమ్మద్ మంగళవారం తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

నాణ్యమైన విద్యకు కేరాఫ్ విశ్వశాంతి విద్యానికేతన్

- ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన
- ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత
- సకల సౌకర్యాలతో పాఠశాల నిర్వహణ

నవతెలంగాణ-వర్గల్





దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని ప్రముఖ విద్యావేత్త కొఠారి అంటారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దడానికి పునాది పాఠశాల. అలాంటి పాఠశాల విద్య ఎంత బలంగా ఉంటే విద్యార్థులు. దేశ భవిష్యత్తు అంత బాగుంటుంది. పేద విద్యార్థులకు తక్కువ వ్యయంతో ఉన్నతమైన ప్రమాణాలతో విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకొని 1997 సంవత్సరంలో వర్గల్ మండలంలోని నెంటూర్ గ్రామంలో 'విశ్వాశాంతి విద్యానికేతన్' పేరుతో కేవలం 13 మంది విద్యార్థులతో మొదలై 580 విద్యార్థులతో దేదీప్యమానంగా వెలుగుతున్నది 'విశ్వ శాంతి విద్యానికేతన్' పాఠశాల. మొదట్లో ఎన్నో అవాంతరాలు ఎదురైనా గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాలతో పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తున్నారు.

గ్రామానికి చివరలో ఆహ్లాదకరమైన వాతావరణంలో, విశాలమైన తరగతి గదులతో అద్భుతమైన క్రీడా స్థలంతో ఏర్పాటు చేయడం జరిగింది. విశాలమైన తరగతి గదులు, అర్హత కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాభోదన చేస్తున్నారు. చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్య భోదన చేస్తున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను చూపిస్తూ ఉన్నత ప్రమాణాలతో విద్యబోధన చేస్తున్నారు. పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను వహిస్తూ అద్భుతమైన ఫలితాలు సాగిస్తున్నారు. ఈ పాఠశాలకు 2013 వ సంవత్సరంలో పదవతరగతి నిర్వహణకు అనుమతి లభించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు పదోతరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులకు విద్యతో పాటు కళలు, సాంస్కృతిక రంగాలతో విద్యార్థులకు శిక్షణను అందిస్తూ అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. బాలికలకు చదువుతో పాటు క్రీడాలు, ఆత్మరక్షణ నైపుణ్యాన్ని నేర్పుతున్నారు. బలమైన వ్యవస్థ నిర్మాణానికి పునాది వేస్తున్నారు. బోధనతో పాటు ప్రయోగాత్మకంగా వివిధ రకాల ఆవిష్కరణలు చేస్తూ ప్రయోగాత్మక విద్యను బోధిస్తున్నారు.



స్కూల్ అవరణతో ఎన్నో ప్రయోగాత్మక పరికరాలు, వినూత్నమైన నమునాలతో మొక్కల పెంపకం, పల్లె వాతావరణం ఉట్టిపడేలా నమూనాలను తయారు చేసి ప్రత్యేక్షంగా వాటిని చూపుతూ బోధనలు చేస్తున్నారు. నిత్య జీవితంలో మనం ఉపయోగించే కొన్ని వస్తువులను వాడి పడేస్తుంటాము వాటిని రీసైక్లింగ్ ఎలా చేయాలో విద్యార్థులలో అవగాహనను కల్పించి వాటి ఉపయోగించుకునే పద్ధతులను అవలంభిస్తున్న. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌తో మొక్కలకు నీరు పెట్టేందుకు చిన్న చిన్న నీటి నిలువ గుంతలను తయారు చేశారు. ఇలాంటి ప్రయోగలతో విద్యార్థుల్లో కళాత్మకత నైపుణ్యం పెరగడంతో పాటు, రీసైక్లింగ్ పద్ధతి ద్వార పర్యావరణానికి రక్షణ కల్పించడంలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తున్నారు. విద్యార్థుల సామర్థ్యాలపై తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు చర్చించి, విద్యార్థుల లోపాలను అధిగమించి, ఉన్నతమైన విద్యార్థులుగా ఎదగడానికి ఎంతగానో కృషి చేస్తున్నారు. ఈ స్కూల్‌లో చదివిన విద్యార్థులు నవోదయ, నీట్ వంటి పరీక్షల్లో ఉత్తీర్ణతను సాధించారు. ప్రత్యేక ప్రవేశ పరీక్షలకు ప్రోత్సాహం అందిస్తూ, ఉత్తీర్ణత పొందేలా దిశానిర్దేశం చేస్తున్నారు. గత 27 సంవత్సరాలు గా విద్యారంగంలో ఎనలేని సేవలను అందిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రుల మన్నలను పొందుతున్నారు.

నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం

దేవి , దయాకర్, (పాఠశాల నిర్వాహకులు)

గత 27 సంవత్సరాలు గా నెంటూర్ పరిసర గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. నాణ్యమైన విద్యను అందించడమే మా లాక్ష్యంగా పెట్టుకొని కృషిచేస్తున్నాం. వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దమే సంతృప్తి మాలో ఉన్నది. భవిష్యత్తులో కుడా ఉన్నతమైన విద్యావంతులను సామాజానికి అందించడమే మా బాధ్యతగా భావిస్తున్నాం

ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరువలేనిది

ఎస్. ఆశ్రిత 10 తరగతి విద్యార్థిని



తమ పాఠశాలలోని ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే 2024 విద్యాసంవత్సరంలో 10 జీపీఏ మార్కులు సాధించాను. ఎల్లవేళలా మా వెన్నంటే ఉంటూ మమ్మల్ని ప్రోత్సాహించడం వలన మంచి మార్కులు సాధించాను. మా పాఠశాలలోని ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి.